RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 71 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 3 మంగళవారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## పలువురు కవులు, కళాకారులు, సాహితీవేత్తలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గౌరవ పురస్కారాలు



హైదరాబాద్ / నగరనిజం : తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన పలువురు కవులు, కళాకారులు, సాహితీవేత్తలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గౌరవ పురస్కారాలు అందజేశారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభసందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన వేడుకల్లో కోటి రూపాయల నగదు పురస్కారాలను ముఖ్యమంత్రి వారికి అందించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా తెలంగాణ ఉద్యమ ప్రముఖులు తొమ్మిది మందికి ముఖ్యమంత్రి కోటి రూపాయల చొప్పున నగదు పురస్కారాన్ని ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో తమ కలం, గళంతో ప్రజలను చైతన్య పరిచిన కళాకారులు, సాహితీ ప్రముఖులు అందెశ్రీ గారు, ఎక్కా యాదగిరి రావు ు, సుద్దాల అశోక్ తేజ, జయరాజు, పాశం యాదగిరి , దివంగత గూడ అంజయ్య (వారి తరపున కుమార్తె గూడ దేవనళిని గారు), స్వర్గీయ గద్దర్ (వారి తరపున సతీమణి జి.విమల ), విదేశీ పర్యటనలో ఉన్న గోరటి వెంకన్న తరపున ఆయన కూమార్తె సుప్రజ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ నగదు పురస్కారాలను అందుకున్నారు.బండి యాదగిరి కుటుంబ సభ్యులు అందుబాటులోకి రాలేని కారణంగా వారికి ప్రకటించిన పురస్కారం అందజేయలేదు. అలాగే గతంలో ప్రకటించిన కాళోజీ నారాయణ రావు పురస్కారాన్ని ప్రముఖ రచయిత, సాహిత్యకారుడు నలిమెల భాస్కర్‌కి అందించారు.

## మిస్ వరల్డ్ 2025 విజేత ఓపల్ సుచాట చుంగ్‌సీతో పాటు ఇతర కేటగిరీల విజేతలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాజ్‌భవన్‌లో ఇచ్చిన తేనీటి విందు



హైదరాబాద్ / నగరనిజం :మిస్ వరల్డ్ 2025 విజేత ఓపల్ సుచాట చుంగ్‌సీ తో పాటు ఇతర కేటగిరీల విజేతలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాజ్‌భవన్‌లో ఇచ్చిన తేనీటి విందుకు ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. 72వ మిస్ వరల్డ్ పోటీల విజేతలను గవర్నర్ దంపతులు, ముఖ్యమంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా మిస్ వరల్డ్ పోటీల విజేతలు మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక వైభవం తమను ఎంతో ఆకట్టుకున్నదని, తెలంగాణను చిరస్థాయిగా గుర్తుంచుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు , పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గారు, ఇతర ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఏషియన్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీల్లో స్వర్ణపతకం విజేతను అబినందించిన ముఖ్యమంత్రి



హైదరాబాద్ / నగరనిజం :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యువ అథ్లెట్ అగసర నందిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఏషియన్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీల్లో స్వర్ణపతకం సాధించడం ద్వారా విశ్వవేదికపై తెలంగాణ ప్రతిష్టను చాటిచెప్పిన నందినిని ముఖ్యమంత్రి అభినందించారు. ఇటీవల దక్షిణ కొరియా వేదికగా జరిగిన 26వ ఏషియన్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీల్లో తెలంగాణ అథ్లెట్ అగసర నందిని భారత్ తరఫున స్వర్ణపతకం సాధించారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



కొల్లాపూర్ జూన్ 2 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం )పానగల్ మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాసులు గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ నారాయణ, వెంకటేష్, ప్రేమకుమార్,ఎం ఆర్ సి సిబ్బంది గోవింద్,శేఖర్, సంతోష్, వంశీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్,నాయకులు



(నగర నిజం) రిపోర్ట్ శ్రీను సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మహాబాత్‌పూర్ గ్రామంలో లబ్ధిదారులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డి,పలువురు నాయకులు,అధికారులు పూజాకార్యక్రమం నిర్వహించి,కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డి, వీరభద్రేశ్వర ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్), మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యేసప్ప,గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ దేవయ్య,హౌసింగ్ ఏఈ సౌమ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు విఠల్,క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు, రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదరినాథ్ పటేల్, మహాబాత్ పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ నాగమ్మ,ఉప సర్పంచ్ సందీప్,పంచాయతీ కార్యదర్శి అనిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్,జ్ఞానేశ్వర్,లబ్ధిదారు అలిగే మరియమ్మ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ వర్క్స్ సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- ప్లాస్టిక్ వాడకాన్ని మానేసిన వాటర్ వర్క్స్ సిబ్బంది మానికే వెంకటేష్ యాదవ్ అలియాస్ రాజు యాదవ్, నాగేష్
- వెంకటేష్ యాదవ్, నాగేష్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్, జూన్ 2(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మున్సిపల్ వాటర్ వర్క్స్ సిబ్బంది మాణికే వెంకటేష్ యాదవ్ అలియాస్ రాజు యాదవ్ తో పాటు నాగేష్ పై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు ప్రశంసల జల్లు గుర్తించారు.ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం లక్ష్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని మానేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన శంషాబాద్ మున్సిపల్ వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ సిబ్బంది మానికె వెంకటేష్ యాదవ్ అలియాస్ రాజు యాదవ్, నాగేష్ ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభినందించారు. ఈ మేరకు శాలువా కప్పి వారిని ఘనంగా సన్మానించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలంటూ తోటి వారికి సందేశమిస్తూ వీరిద్దరూ స్టీల్ బాక్సుల్లో మటన్ తీసుకెళ్లడం పట్ల ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు, శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు ప్రశంసల జల్లు కురిపించారు. ప్రతి ఒక్కరూ రాజు యాదవ్, ను ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ కు దారితీస్తుందని, అందువల్ల ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. నేటి రోజుల్లో ప్రజలు ప్లాస్టిక్ వాడకానికి బానిసగా మారిపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ మున్సిపల్ వాటర్ వర్క్స్ సిబ్బంది మానికే వెంకటేష్ యాదవ్ అలియాస్ రాజు యాదవ్ తో పాటు నాగేష్ ప్లాస్టిక్ సంచుల్లో కాకుండా స్టీల్ బాక్స్ లో మటన్ తీసుకెళ్లి అందరికీ ఆదర్శంగా నిలిచారని ఆయన అభినందించారు. ఈ మార్పు ప్రతి ఒక్కరిలో రావాలని ఆయన సూచించారు. సమిష్టి కృషితోనే ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించగలుగుతామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభిప్రాయపడ్డారు.

**● ప్లాస్టిక్ వాడకంపై చర్యలు తీసుకుంటాం - మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు**

ప్రభుత్వం తలపెట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడానికి ఇకనుండి కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు ప్రకటించారు. ఇందుకోసం త్వరలోనే స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు సాగించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కమీషనర్ సుమన్ రావు హెచ్చరించారు. మున్సిపల్ వాటర్ వర్క్స్ సిబ్బంది మానికే వెంకటేష్ యాదవ్ అలియాస్ రాజు యాదవ్ తో పాటు నాగేష్ ప్లాస్టిక్ వాడకాన్ని మానేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని ఆయన అభినందించారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం ముందుకు వచ్చిన మున్సిపల్ వాటర్ వర్క్స్ సిబ్బంది మానికే వెంకటేష్ యాదవ్ అలియాస్ రాజు యాదవ్, నాగేష్ ను మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ సైతం అభినందించారు. ప్రతి ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకొని ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని వారు పిలుపునిచ్చారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు







కొల్లాపూర్ జూన్ 2 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ను సోమవారం పాన్ గల్ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహం ముందు జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా అధికారులు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్. మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు కేతేపల్లి రవి. వెంకటేష్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లారావు, భాస్కర్ యాదవ్, క్లాసికల్ కాంటాక్ట్ తిరుపతయ్య సాగర్, రాముయాదవ్, బ్రహ్మయ్య, నరేందర్ గౌడ్, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, జూపల్లి యువసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాలుగోన్నారు.



# 100 రోజుల ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి -ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**● శంషాబాద్ మహిళా మండలి ఆవరణలో మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం**

**● కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**








రాజేంద్రనగర్, జూన్ 2(నగరనిజం ప్రతినిధి):రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తలపెట్టిన 100 రోజుల ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. 100 రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. మరోవైపు ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మహిళా మండలి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు వంద రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్... ఈ మేరకు 100 రోజుల ప్రణాళిక అమలు కోసం ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు, ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్...రాష్ట్ర అభివృద్ధి తోపాటు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఒక నిర్దిష్ట లక్ష్యంతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపిస్తున్నారని చెప్పారు. ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేసేందుకు గాను ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వివరించారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా ప్లాస్టిక్ నిర్మూలన, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మరోవైపు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టాలని పిలుపునిచ్చారు. వంద రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన నేపథ్యంలో అధికారులు ప్రజలను భాగస్వాములను చేయడానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ సహకార బ్యాంకు చైర్మన్ ముద్దం మల్లారెడ్డి, శంషాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సంజయ్ యాదవ్, వై కుమార్, మురళి యాదవ్, ప్రవీణ్ గౌడ్, తాజ్ బాబా, జి వై సంతోష ప్రభాకర్, సునీత దయానంద్, పగడాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నేతలు సులోచన, బొబ్బిలి శేఖర్ ముదిరాజ్, ఉమామహేశ్వర్, శంషాబాద్ మున్సిపల్ శానిటేషన్ మేనేజర్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శంషాబాద్‌లో రెవెన్యూ సదస్సులు - ఎమ్మార్వో రవీందర్ దత్

**● జూన్ 3 నుండి 20 వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని ప్రకటించిన ఎమ్మార్వో**

**● రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**



రాజేంద్రనగర్, జూన్ 2(నగరనిజం ప్రతినిధి): మంగళవారం (నేటి) నుండి రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించ తలపెట్టినట్లు ఎమ్మార్వో రవీందర్ ప్రకటించారు. జూన్ మూడవ తేదీ నుండి 20వ తేదీ వరకు శంషాబాద్ మండలంలో ఈ రెవెన్యూ సదస్సులు కొనసాగుతాయని ఆయన వెల్లడించారు. మరోవైపు శంషాబాద్ మండలంలోని ప్రజానీకం, రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో రవీందర్ దత్ సోమవారం నాడు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 3వ తేదీన శంషాబాద్ మండలం లోని ముచ్చింతల్, జూకల్ గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద,4వ తేదీన శంకరాపూర్ (చర్లగూడ), నర్కూడ (అమ్మపల్లి) గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద,5వ తేదీన గొల్లపల్లి కలాన్ (గొల్లపల్లి కుర్దు), సుల్తాన్ పల్లి (కేబీ దొడ్డి) గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద, 6వ తేదీన గండిగూడ (ఘాన్సీ మియాగూడ), కాచారం (రాయన్నగూడ) గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్వో రవీందర్ దత్ వెల్లడించారు. అదేవిధంగా 9వ తేదీన శంషాబాద్ పరిధి లోని మక్తా బహదూర్ అలీ (శంషాబాద్) వార్డు కార్యాలయం వద్ద, మండలం లోని కవేలిగూడ (రామానుజాపూర్) గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద,11వ తేదీన మండలం లోని పెద్ద షాపూర్, పాల్మాకుల్ గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. అదేవిధంగా జూన్ 12వ తేదీన మదనపల్లి, పెద్ద తూప్ర గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద, 13వ తేదీన శంషాబాద్ పరిధి లోని దేవతల బావి ( తొండుపల్లి) , గోల్కొండ కుర్దు ( సంగీగూడ) వార్డు కార్యాలయాల వద్ద రెవెన్యూ సదస్సులు జరుగుతాయని ఎమ్మార్వో రవీందర్ దత్ వివరించారు. మరోవైపు జూన్ 16వ తేదీన సాతం రాయి (లంగర్ గూడ), పాశంబండ కు సంబంధించి సాతం రాయి వార్డు కార్యాలయం వద్ద, మండలం లోని చౌదరి గూడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద,17వ తేదీన కిషన్ గూడ, హరి గూడ, ఊటుపల్లి కి సంబంధించి ఊటుపల్లి వార్డు కార్యాలయం వద్ద,18వ తేదీన బహదూర్ గూడ, సయ్యద్ గూడ కు సంబంధించి బహదూర్ గూడ లోని వార్డు కార్యాలయం వద్ద, హమీదుల్లా నగర్ వార్డు కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా జూన్ 19వ తేదీన కొత్వాల్ గూడ వార్డు కార్యాలయం వద్ద, మల్కారం– 1, మల్కారం – 2, మల్కారం – 3 గ్రామపంచాయతీ కార్యాలయం రెవెన్యూ సదస్సు జరుగుతుందని ఎమ్మార్వో రవీందర్ దత్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ తోపాటు మండలం లోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజానీకం తోపాటు రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో రవీందర్ దత్ పిలుపునిచ్చారు. రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# బడంగ్ పేటలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



బడంగ్పేట్ జూన్ 2 (నగరనిజం)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి ఆధ్వర్యం లో పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు,మాజీ కార్పొరేటర్ల తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.అసాధ్యాన్ని సుసాధ్యం చేసి తెలంగాణను సాధించిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందని తెలిపారు.ఎందరో అమరుల త్యాగఫలమే నేడు తెలంగాణ అని తెలిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ లో కేసీఆర్ పాలన లో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశారని రామ్ రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి వెనుకబడిపోయిందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీని ఓడగొట్టి,మళ్ళీ బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని రామిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలను ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించాలని ప్రజలు అన్ని గమనిస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరాజు, మాజీ కార్పొరేటర్లు భీమిడి జంగారెడ్డి, సంరెడ్డి వెంకట్రెడ్డి, ఏనుగు రామిరెడ్డి, ముత్యాల కృష్ణ, పెద్దబాయి శ్రీనివాస్ రెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, పుట్ట గల సంతోష్ ,గట్టు మహిపాల్, బిఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



నగర నిజం న్యూస్ జూన్ 02 జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పక్కన సిపిఐ ఆఫీసు స్థలంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ వచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్న నిజమైన తెలంగాణ రాలేదని టిఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వంలో దోచుకొని దాచుకున్నారు తప్ప ప్రజలకు ఏమి చేయలేదని అన్నారు రాష్ట్రాన్ని దివాలా తీసిందని అప్పుల కుప్పగా మార్చారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడుస్తున్న గాని 6 గ్యారంటీలో ఊసే లేదు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చి భూములు స్వాధీనం చేసుకుంటామని మిగులు భూములు పేద ప్రజలకు పంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నరసింహులుగిరిజన సమైక్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యామల లత వి స్వరూప నాయక్ ఏ ఐ టి యు సి మండల అధ్యక్షులు అంబాల ఎల్లయ్య సిపిఐ గిరిప్రసాద్ నగర్ నాయకులు కొండ సత్యం సాగర్ కే కురుమయ్య మహిళా సమైక్య కాప్రామండల అధ్యక్ష కార్యదర్శులు కోదాసు జయమ్మ కొత్త పెల్లి కవిత సిపిఐ నాయకులు కృష్ణ నాగేష్ మల్లిక బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే పురంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు




దిల్సుక్నగర్ జూన్ 2 (నగర నిజం) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యం లో బి ఆర్ ఎస్ పార్టీ జెండాను, జాతీయ జెండాను ఎన్టీఆర్ నగర్ లో ఎగరవేయడం జరిగింది.సమైక్య పాలనలో అణిచివేయబడిన తెలంగాణను సాధించి అభివృద్ధిలో తెలంగాణను పరుగులు పెట్టించిన ఘనత కెసిఆర్ కి దక్కుతుంది అని నగేష్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా,తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ చరిత్రలో మిగిలిపోతారని పెండ్యాల నగేష్ తెలిపారు. 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో దేశానికి ఆదర్శవంతంగా ముందుకు తీసుకెళ్లారని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేసామని ప్రజలు నేడు బాధపడుతున్నారని నగేష్ అన్నారు. మోసపూరితమైన వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు.ప్రజలకు మెరుగైన పాలన అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, ఆర్కే పురం డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్ టిఆర్ఎస్ నాయకులు కొండ్రు శ్రీనివాస్, కంచర్ల శేఖర్, సాజిద్, పెంబర్తి శ్రీనివాస్, పటేల్ సునీత రెడ్డి ఊర్మిళ , జయమ్మ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన చైర్మన్



(నగర నిజం )రిపోర్ట్ శ్రీను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డి తదితరులు తెలంగాణ తల్లి చిత్రపటానికి పూజాకార్యక్రమం నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని అలపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రెటరీ రవి కుమార్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్,వీరభద్రేశ్వర ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్),రాయికోడ్ మాజీ సర్పంచ్ కేదరినాథ్ పటేల్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యేసప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు,మండల నాయకులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన మండలాధ్యక్షుడు



(నగర నిజం ) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు చేవెళ్ల విఠల్ తదితరులు తెలంగాణ తల్లి విగ్రహానికి పూజాకార్యక్రమం నిర్వహించి,జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని అలపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు చేవెళ్ల విఠల్,మండల ఉపాధ్యక్షుడు మల్లేశం కురుమ,వరమ్ వైస్ చైర్మన్ బలమ్మోళ్ల తుకారం,ప్రధాన కార్యదర్శి కొల్లూర్ శంకర్, వీరభద్రేశ్వర ఆలయ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ పటేల్, కో అప్షన్ మెంబర్ అబేద్ అలీ,రాయికోడ్ గ్రామధ్యక్షుడు మల్లేశం,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంపు ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి చిత్రానికి పాలాభిషేకం చేసిన అంగన్వాడి టీచర్లు



కందుకూరు,జూన్ 2(నగర నిజం) :నేదునూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నేదునూరులో జాతీయ జెండా ఎగురవేసి అంగన్వాడి టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంపు ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ భారతమ్మ,సుమతి,యశోద,అనిత,ఆశా వర్కర్లు ముంతాజ్,సుజాత,జయసుధ,సురేఖ, ఆయాలు, కందుకూరు మండలం మాజీ వైస్ ఎంపిపి గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, కందుకూరు మండల కో–ఆర్డినేటర్ యండి. అప్జల్ బేగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుష్ప దర్శన్,సింగల్ విండో డైరెక్టర్ పాండు రంగా రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాలయ్య, సంజీవ రెడ్డి,మంజుల బాబు, చెన్నకేశవస్వామి ఆలయం చైర్మన్ రూపుచందర్,గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్,మాజీ వార్డు సభ్యులు నర్సింహా, సీనియర్ నాయకులు మర్ల రాములు, శంకర్,ఎర్ర నర్సింహా మహేష్,పాండు, శ్రీరాములు,కృష్ణా,జంగయ్య,రమేష్,శ్రీహరి, కుమార్,బిక్షపతి,శ్రీను,పోషయ్య, అర్జున్,మైనారిటీ నాయకులు,పర్వేజ్, అజారోద్దీన్,ఫైజోద్దీన్,సర్దార్ అమృస్, ఆమెర్ బేగ్,సల్మాన్ ఇలియాజ్,కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నగరనిజం
www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

3 మంగళవారం,జూన్,2025

## కొత్తూరు ప్రజలకు మైసమ్మ, పోచమ్మ అమ్మవారి దయతో ప్రతి ఇంటాసుఖ సంతోషాలతో ఉండాలని కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్



షాద్నగర్ ప్రతినిధి జూన్ 2 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీలో గ్రామ దేవత మైసమ్మ అమ్మవారి పండుగ వేడుకలు నేడు సాయంత్రం నుండి రేపు ఉదయం వరకు ఉత్సాహంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ కొత్తూరు ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో, కుటుంబసభ్యులతో కలిసి సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా, శ్రేయోభిలాషతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించబడ్డాయి. అమ్మవారి దయతో గ్రామస్తుల సంక్షేమం, కుటుంబాల అభివృద్ధి కలగాలని కోరుకుంటున్నాను అని కౌన్సిలర్ హేమ దేవేందర్ తెలిపారు.

## అపోలో మెడికల్ అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో శాల్యూట్ టు సోల్జర్స్



దిల్సుఖ్నగర్ జూన్ 2 (నగర నిజం) పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ చేపట్టి విజయం సాధించిందని,దీనిపై ప్రేరణ పొందిన ప్రజలు బిన్న రూపాల్లో దేశభక్తిని చాటుకున్నారని రిటైర్డ్ కలెక్టర్ ఎం వి రెడ్డి అన్నారు. కోదాడ ఆత్మీయ ప్రవాస సమితి, అపోలో మెడికల్ అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో శాల్యూట్ టు సోల్జర్స్ పేరుతో చైతన్యపురిలోని అపోలో అకాడమీ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బుర్రి రామయ్యతో కలిసి రిటైర్డ్ కలక్టర్ ఎం వి రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. సంగోజు నాగాచారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న మేజర్ సాయి భార్గవ్ తో పాటు పలువురు ఆర్మీ అధికారులు,భారత రక్షణ శాఖ లో పనిచేసిన రిటైర్డ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ రక్షణ బాధ్యతలతో త్రివిధ ధళాల అధికారులు, సైనికుల సేవలను మనం గుర్తు తెచ్చుకోవాలన్నారు. రిటైర్డ్ కల్నల్ సుంకర శ్రీనివాసరావు మాట్లాడుతూ... నేటి యువతను ఆర్మీలో చేరేందుకు అవగాహన కల్పించాలన్నారు. ఆపరేషన్ సింధూర్లో పాల్గొన్న మేజర్ టి. సాయి భార్గవ్ తన అనుభవాలను వివరిస్తూ... పాకిస్తాన్ డ్రోన్ దాడులను ఎలా తిప్పికొట్టామో వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఆర్మీ అధికారులు కల్నల్ స్వర్ణారెడ్డి, సుబేదారు మేజర్ పీఎస్ఎన్ స్వామి, సార్జెంట్లు జి. నర్సింహారెడ్డి, రామనాథం, వనం సుధర్శన్, దయాకర్రెడ్డి, సుబేదారు ఎస్ నర్సయ్యను కోదాడ ప్రవాస ఆత్మీయ సమితి సభ్యులు ఘనంగా సత్కరించి వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతర పహల్గాం మృతులు, పాకిస్తాన్ దాడుల్లో వీరమరణం పొందిన సైనికులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో అపోలో అకాడమి డైరెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ మదుసూధన్, చైతన్యపురి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, కోదాడ ఆత్మీయ ప్రవాస సమితి సభ్యులు వాలిబాల్ శ్రీనివాస్, బుడిగ అంజయ్య, కళింగరావు, గుంజ వెంకటేశ్వర్లు, సతీష్, నారాయణరావు, శ్యాంప్రసాద్, ఆనంద్,సుధాకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.బి.స్టేడియంలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

- జాతీయ జెండా ఎగరవేసిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి



హైదరాబాద్ జూన్ 2 (నగరనిజం న్యూస్ )తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి జాతీయ జెండా ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దశాబ్ద కాలం పాటు స్తబ్దుగా ఉన్న తెలంగాణ క్రీడారంగం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం క్రీడారంగా అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేస్తుందని తెలిపారు. తెలంగాణ క్రీడాకారులు అంతర్జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ ఖ్యాతిని ఇనుమడింప చేసేలా, విశ్వవ్యాప్తంగా తెలంగాణ క్రీడ ప్రతిభ వెలిగేలా కృషి చేస్తామని తెలిపారు. ఒక ఏడాది కాలం నుండి తెలంగాణ క్రీడారంగము అద్భుతమైన ఫలితాలు సాధిస్తోందని అన్నారు . రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రామన్న రోజుల్లో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి రవీందర్ అనిత సుజాత పద్మావతి వివిధ స్టేడియాల అడ్మినిస్ట్రేటర్లు కోచులు మినిస్ట్రియల్ స్టాప్ సిబ్బంది నాలుగో తరగతి సిబ్బంది మరియు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ నేతల ఒళ్ళంతా కుట్రలు..కుతంత్రాలు

- బీజేపీ నేతలకు తలకాయ ఉంది కానీ బేజా లేదు
- 26 మందిని కాల్చేంత వరకు కేంద్ర ఇంటలిజెన్స్ ఏం చేసిందో జవాబు చెప్పాలి
- యుద్ధం ఆగినపుడు మోడీ ప్రకటన చేస్తారు అనుకుంటే ట్రంప్ ప్రకటన వచ్చింది
- ర్యాలీ లు ఎందుకు తీస్తున్నారో కిషన్ రెడ్డి బీజేపీ వాళ్లు సిగ్గు అనిపించడం లేదా
- కాంప్రమైజ్ మీరు అయ్యి...మా నాయకుడిని నిందిస్తారా..?
- మోడీ చేసిన తప్పులకు మొఖం ఎక్కడ పెట్టుకుంటారు
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, జగ్గారెడ్డి




హైదరాబాద్ జూన్ 2 (నగరనిజం న్యూస్ )త్యాగాల కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీ పై లేనిపోనివి మాట్లాడుతున్న బిజెపి నేతలు ఆయనకు భేశరథితూగా క్షమాపన చెప్పాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, జగ్గారెడ్డి డిమాండ్ చేసారు. సోమవారం గాంధీ భవన్లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ పుల్వామా దాడి తర్వాత కేంద్ర లోని . బీజేపీ ప్రభుత్వం షాక్ లో ఉందన్నారు. పుల్వామా దాడి వివరాలు అడిగితే . రాహుల్ గాంధీ ని కిషన్ రెడ్డి...బండి సంజయ్ లు...రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారు . పాకిస్తాన్ మిలిటెంట్లు దేశంలోకి చొరబడి..26 మంది నీ కాల్చి చంపారు . ప్రధాని మోదీ...రాహుల్ గాంధీ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా రాహుల్ గాంధీపై విమర్శలు కాశ్మీర్ లోకి ఉగ్రవాదులు వచ్చి పార్క్ లో 26 మందిని కాల్చేంత వరకు కేంద్ర ఇంటలిజెన్స్ ఏం చేసిందో జవాబు చెప్పాలని కిషన్ రెడ్డి...సంజయ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. మోడీ దేశానికి ఇప్పటి వరకు ఎందుకు సమాధానం చెప్పలేదు మీరు నిద్రావస్థలో ఉండి...రాహుల్ గాంధీ పై విమర్శలు చేస్తూ...డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారు.దీనికి సమాధానం చెప్పకుండా మాట్లాడితే ప్రతిఘటిస్తాంతప్పులు మీరు చేసి..ప్రతిపక్ష నాయకుడి పై నిందలా..?్ణనం ఉండి...అజ్ఞానులు గా మాట్లాడుతున్నారు.యుద్ధం జరుగుతుంటే... పాకిస్తాన్ ను ఓడిస్తారు మోదీ అనుకున్నారు ప్రజలు. సడన్ గా యుద్ధం ఆగిపోయింది అని బ్రేకింగ్ లు వచ్చాయి . మోడీ ప్రకటన చేస్తారు అనుకుంటే ట్రంప్ ప్రకటన వచ్చింది మోడీ యుద్ధం చేయండి మీ వెనక మేము ఉంటాం అని రాహుల్ గాంధీ చెప్పారు . ట్రంప్ ఇండియా..పాకిస్తాన్ యుద్ధం ఆపినట్టు ప్రకటించారు . రాహుల్ గాంధీపై పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు దేశ ప్రజలకు యుద్ధం ఆగినట్టు మోడీ చెప్పాల్సింది ...ట్రంప్ చెప్పినందుకు మీకు సిగ్గు అనిపించడం లేదా..? అని ప్రశ్నించారు.కాంప్రమైజ్ మీరు అయ్యి...మా నాయకుడిని నిందిస్తారా..?ఎప్పుడైతే ట్రంప్ ప్రకటన చేశాడో... ఇందిరాగాంధీ సోషల్ మీడియా లో తెరపైకి వచ్చారు ట్రంప్ మాటలకు మోదీ తలొగ్గడం ఏంటని ప్రజలు వ్యతిరేకించారు ఇందిరా గాంధీ హయంలో అమెరికా జోక్యం చేసుకునే ప్రయత్నం చేసినా.. ఎవరి జోక్యం అవసరం లేదు అని చెప్పిందిప్రధాని మోడీ.. వాజ్ పాయ్ బర్త్ డే రోజు దేశంలో లేకుండా పాకిస్తాన్ వెళ్లలేదా..?అదే రోజు పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంటికి వెళ్ళి..నవాజ్ షరీఫ్ తల్లి కాళ్ళు మొక్కలేదా..?వీటికి సమాధానం చెప్పాలి..చెప్పా పెట్టకుండా వాజ్ పాయి బర్త్ డే రోజు పాకిస్థాన్ వెళ్ళడం సమంజసమేనా..?కిషన్ రెడ్డి..సంజయ్ లు దీనికి సమాధానం చెప్పాలని జగ్గ రెడ్డి డిమాండ్ చేసారు. అప్పుడు రాహుల్ గాంధీ గురించి మాట్లాడండి రాహుల్ గాంధీ నాయనమ్మ ఇందిరాగాంధీ సాహసం ముందు బీజేపీ నేతలు ఎంత..? మోడీ చేసిన తప్పులకు మొఖం ఎక్కడ పెట్టుకుంటారువాజ్ పాయ్ పార్లమెంట్ లోనే దుర్గా మాత గా పోల్చారు370 ఆర్టికల్ మోడీ తీసేశాడు.. మళ్ళీ ఎందుకు వచ్చింది ఉగ్రవాదంమూడు సార్లు పాకిస్థాన్ ను తిట్టే ప్రధాని అయ్యాడు..26 మందిని చంపినోడు ఎక్కడో తెలుసుకోలేదు.. సిగ్గు అనిపించడం లేదా కిషన్ రెడ్డిబీజేపీ వాళ్లు చేసే ర్యాలీ లు ఎందుకో ట్రంప్ కే తెలియాలితెలంగాణ లో ఉన్న బీజేపీ నేతలకు తలకాయ ఉంది కానీ బేజా లేదు బీజేపీ నేతల ఒళ్ళంతా కుట్రలు..కుతంత్రాలు ఉంటాయి.

## మంద కృష్ణ మాదిగకు తెలంగాణ బీసీ జర్నలిస్ట్ ఫోరం అభినందలు



హైదరాబాద్ జూన్ 2 ( నగరనిజం న్యూస్ ) బీఎస్సి వర్గీకరణ సాధకుడు, పద్మ శ్రీ అవార్డు గ్రహిత, మంద కృష్ణ మాదిగను తెలంగాణ బీసీ జర్నలిస్ట్ ఫోరం గౌరవ సలహా దారులు సీనియర్ జర్నలిస్టులు డాక్టర్ అంబటి సురేందర్ రాజు, కడెంపల్లి వేణుగోపాల్ గౌడ్, వర్కింగ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడలు మర్యాద పూర్వకంగా ఆదివారం ఆయన నివాసం లో పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువా తో అభినందలు తెలిపిన తెలిపారు.

## అడుగడుగున తెలంగాణ ఉద్యమంలో బిజెపి పాత్ర ఎనలేనిది

- పార్లమెంట్ లో కూడా బిజెపి ఎంపీలు ఓటు వల్లనే తెలంగాణ బిల్లు పాస్ అయ్యింది
- ఎన్నో సిద్దాంత వైరుధ్యాలు ఉన్నా ఉద్యమ జేఏసీ బిజెపిది కుడా కీలక పాత్ర
- చరిత్ర తెలుసుకుని భారతీయ జనతా పార్టీ పోరాటాలను గుర్తుచేసుకోవాలి
- కిషన్ రెడ్డి కృషితోనే కేంద్రప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయలు కేటాయింపు
- బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్



హైదరాబాద్ జూన్ 2 (నగరనిజం న్యూస్ ) ఎన్నో సిద్దాంత వైరుధ్యాలు ఉన్నా భారతీయ జనతా పార్టీ ఉద్యమ జేఏసీలో ఉండి ప్రజల కోసం పోరాటం చేసిందని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ అన్నారు. తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం శుభసందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణకు సంబంధించిన ఎలాంటి పాత్ర పోషించిందో ఒకసారి నెమరు వేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రసంగించారు. దీన్ని ఒకసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. అడుగడుగున తెలంగాణ ఉద్యమంలో భారతీయ జనతా పార్టీ పాత్ర లేనిది లేదు. ప్రజలు కూడా ఆలోచించాలి.72 గంటల దీక్ష ఢిల్లీలో పెట్టినప్పుడు పార్లమెంట్ ముట్టడి చేసేటప్పుడు అక్కడ గుర్రాలతో తొక్కించారు. ఈ సమయంలో కిషన్ రెడ్డి కంటికి కూడా గాయమైంది. అనేక బిజెపి కార్యకర్తలకు గాయాలయ్యాయి.లోపలికి వాటర్ కెనాన్లతో దాడిచేసి, అరెస్ట్ చేసి అందరినీ జైల్లో పెట్టారు. ఈ విషయాలు కూడా గుర్తు చేసుకోవాలన్నారు.పార్లమెంట్ లో కూడా భారతీయ జనతా పార్టీకి సంబంధించిన ఎంపీలు ఓటు వేయగానే భారతీయ తెలంగాణ బిల్లు పాస్ అయ్యింది అనే విషయాన్ని గుర్తు చేసుకోవాలి.మా వల్లే తెలంగాణ వచ్చింది అని చెప్తున్నవారు సందర్భంగా చరిత్ర తెలుసుకుని భారతీయ జనతా పార్టీ పోరాటాలను గుర్తు చేసుకోవాలన్నారు.చాలామంది “మేమే ఇచ్చాము, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చింది” అని చెప్పి గొప్పలు చెప్తుంటారు. తెలంగాణ ఉద్యమంలో భారతీయ జనతా పార్టీ ఎలాంటి పాత్ర పోషించింది, కార్యకర్తలు ఏ రకంగా జైలుకు వెళ్లారు, నాయకులు ఏ రకంగా దెబ్బలు తిన్నారు అనే విషయాలను ఆలోచించి కూడా నెమరు వేసుకోవాల్సిన అవసరం ఉంది.ముఖ్యంగా, ఆనాడు సకల జనుల సమ్మె విరమింపజేసినప్పుడు ప్రజలంతా అయిపోయింది, తెలంగాణ పూర్తయిపోయింది ఇక రాదు, జీవితం లో కూడా రాదు, మరోసారి మోసపోయినమనుకుంటున్న సందర్భంలో కిషన్ రెడ్డి ఆనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నారు.ఈ రెండు రాష్ట్రాలకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినప్పుడు తెలంగాణ ఉద్యమ కమిటీకి నేను కో–కన్వీనర్ గా ఉన్నాను.తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటంలో భాగంగా కిషన్ రెడ్డి గారి నేతృత్వంలో పోరుయాత్రతో పాటు అనేక రకాలుగా పోరాటం చేయడం వల్లనే ప్రజల్లో భరోసా వచ్చింది. గ్రామ గామాన వెళ్ళినప్పుడు ఎక్కడికి వెళ్ళినా పార్టీకి యువకులు, మహిళలు పెద్ద ఎత్తున వచ్చి మద్దతు తెలిపారు.అప్పుడు భారతీయ జనతా పార్టీ ఒక జాతీయ పార్టీగా మద్దతు తప్పుకుండా ఇస్తుందనే ఆలోచనలో పడ్డారు. రైల్ రోకోలో భాగస్వామ్యం, జేఏసీలో భాగస్వామ్యం అయినప్పటికీ, పార్టీలు కలవకపోయినా కూడా కేవలం ప్రజల కోసం ఆలోచించాలన్న ఉద్దేశ్యంతో విప్లవ సంఘాలలో భారతీయ జనతా పార్టీ భాగస్వామ్యంగా ఉంది. ఎన్నో సిద్దాంత వైరుధ్యాలు ఉన్నా భారతీయ జనతా పార్టీ ఉద్యమ జేఏసీలో ఉండి ప్రజల కోసం పోరాటం చేసింది.దీన్ని ఒకసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలు కూడా ఆలోచించాలి.72 గంటల దీక్ష ఢిల్లీలో పెట్టినప్పుడు పార్లమెంట్ ముట్టడి చేసేటప్పుడు అక్కడ గుర్రాలతో తొక్కించారు. ఈ సమయంలో కిషన్ రెడ్డి కంటికి కూడా గాయమైంది. అనేక బిజెపి కార్యకర్తలకు గాయాలయ్యాయి.లోపలికి వాటర్ కెనాన్లతో దాడిచేసి, అరెస్ట్ చేసి అందరినీ జైల్లో పెట్టారు. ఈ విషయాలు కూడా గుర్తు చేసుకోవాలి.అడుగడుగున తెలంగాణ ఉద్యమంలో భారతీయ జనతా పార్టీ పాత్ర లేనిది లేదు. పార్లమెంట్ లో కూడా భారతీయ జనతా పార్టీకి సంబంధించిన ఎంపీలు ఓటు వేయగానే భారతీయ తెలంగాణ బిల్లు పాస్ అయ్యింది అనే విషయాన్ని గుర్తు చేసుకోవాలి.మా వల్లే తెలంగాణ వచ్చింది అని చెప్తున్నవారు సందర్భంగా చరిత్ర తెలుసుకుని భారతీయ జనతా పార్టీ పోరాటాలను గుర్తు చేసుకోండి. బిజెపి పార్టీది తెలంగాణ ఉద్యమం లో పేక్షక పాత్ర అని కాంగ్రెస్ అంటోంది.. మా పార్టీ ఉద్యమ చరిత్ర చూడండి..భారతీయ జనతా పార్టీ నాయకులు అనేకసార్లు జైలుకు వెళ్లారు, ఓట్లు, సీట్ల కోసం కాకుండా కేవలం తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం పోరాడారు.ఆనాటి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇప్పటికీ పోరాటం కొనసాగిస్తున్నారు. ఆయన కృషితోనే కేంద్రప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయలు కేటాయించడం గుర్తు చేసుకోవాలన్నారు.

## ఒక్క అవినీతి, అక్రమాలపైనే చర్యలు తీసుకున్నారా?

- బిజెపి ఎంపి ఈటల రాజేందర్



హైదరాబాద్ జూన్ 2 (నగరనిజం న్యూస్ ): తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ విచారణ ఎక్కడికి పోయిందని, ఒక్క అవినీతి, అక్రమాలపైనే చర్యలు తీసుకున్నారా?నని ప్రశ్నించారు. ఎపి అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే.. తెలంగాణ వెలవెలబోతుందని ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్నఅంటారని, గల్లీకి వచ్చి విమర్శిస్తారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆశలను బిఆర్ఎస్, కాంగ్రెస్ కల్లలు చేసిందని దుయ్యబట్టారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించడం తథ్యం అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## బిఎంఆర్ విలేజ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం

- తాండూర్ బుయ్యని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి







నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 2:బిఎంఆర్ విలేజ్ క్రికెట్ టోర్నమెంట్ ని వికారాబాద్ తాండూర్ మండలం చెంగోల్ గ్రామంలో గత 15 రోజులు పాటు కొనసాగించగా, 43 క్రికెట్ టీంలు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నాయి . ఈ క్రమంలో సోమవారం నిర్వహించిన ఫైనల్ క్రికెట్ మ్యాచ్ లో పెద్దేముల్, గుంత బాస్పల్లి జట్లు తలపడగా పెద్దేముల్ జట్టు విజయం సాధించింది. అనంతరం గెలుపొందిన పెద్దేముల్ జట్టుకు ట్రోపి,రూ.30వేలు, అదేవిదంగా రన్నరప్ గా నిలిచిన గుంత బాస్పల్లి జట్టుకు ట్రోపి, రూ.15వేలు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..క్రీడల లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. ఆయా గ్రామీన ప్రాంతాలకు చెందిన యువకులు క్రికెట్ మ్యాచ్ లో పాల్గొనడం సంతోషకరమని తెలిపారు. గెలుపొందిన పెద్దేముల్ జట్టుకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో తాండూర్మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, నాగప్ప, భాస్కర్, రాజు, రవిగౌడ్,ఆర్గనైజర్ రాము, రాంచందర్,రాజ్ కుమార్, నర్సిములు , తదితర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కవిత బీజేపీ వదిలిన బాణం

- కవిత లేడీ మాఫియా డాన్
- జీఎస్టీ, దొంగ నోట్ల స్కాముల్లో కవిత భాగస్వామి
- జాగృతి సంస్థ అవినీతి సంస్థ..ఆ సంస్థ పై విచారణ చేపట్టాలి
- కేసీఆర్ జీవిత లక్ష్యం తెలంగాణ సాధన కాదని...
- తెలంగాణకి ముఖ్యమంత్రి కావడమే
- చెట్ల సంతోష్ ఇప్పుడు చెట్లను ఎందుకు నాటడం లేదు
- లిక్కర్ స్కాంలో కేసీఆర్ కూడా భాగస్వామియే..
- మధుయాష్కి గౌడ్ సంచలన ఆరోపణలు




హైదరాబాద్ జూన్ 2 (నగరనిజం ) : ఎమ్మెల్సీ కవితపై తెలంగాణ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో చిట్ చాట్ లో మధుయాష్కి గౌడ్ వ్యాఖ్యలు చేశారు. కవిత లేడీ మాఫియా డాన్ అని , కవిత బీజేపీ వదిలిన బాణం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కవిత చేయని దందా , స్కాం లేదని విమర్శించారు. బతుకమ్మ పేరుతో కవిత బతుకనేర్చిందని... కేసుల నుండి బయట పడాలంటే కవితకి బీజేపీ సహకారం అవసరం ఉందన్నారు. తాగుడు వల్ల ఆడబిడ్డల పుస్తేలతాడులు తెగుతున్నాయని అన్నారు. కవిత అనేక స్కాములు చేసిందని.. జీఎస్టీ, దొంగ నోట్ల స్కాముల్లో కవిత భాగస్వామి ఉందన్నారు. జాగృతి సంస్థ అవినీతి సంస్థ అని ఆ సంస్థ పై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజీవ్ ప్రతాప్ కేంద్రమంత్రిగా స్కిల్ డెవలప్ చేస్తామని 800 కోట్లు దోచుకున్నారని విమర్శించారు. జాగృతి కోసం ఫీనిక్స్ లాంటి సంస్థల నుండి డబ్బులు వసూలు చేశారని తెలిపారు. కేసీఆర్ కవితకి పిత, తెలంగాణకి పిశాచి అని ఎద్దేవా చేశారు. జై తెలంగాణ అని పిడికిలి బిగించి దోచుకున్నది కేసీఆర్ ఫ్యామిలీ కదా అని ప్రశ్నించారు. కవిత ఏ వ్యాపారం చేసిందని కోట్ల రూపాయలు సంపాదించిందన్నారు. అవినీతి సొమ్మును జాగ్రత్తగా కాపాడుకోవడానికే కవిత జాగృతిని బలోపేతం చేస్తోందని మధుయాష్కీ గౌడ్ విమర్శించారు. నరేంద్ర మోదీ, అమిత్ షా ఆదేశాల మేరకే కవిత పనిచేస్తోందన్నారు. బీఆర్ఎస్ వీక్ అయితే బీజేపీ లబ్ధి పొందుతుందని... తెలంగాణ రాక ముందు వసూళ్ల కోసం వాడుకున్న సంస్థ జాగృతి అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చాక రైతులకు సహాయం చేస్తామని అన్నారని... కవిత ఇప్పటిదాకా బీసీ, ఎస్సీలకు నయాపైసా సహాయం చేయలేదని... స్వార్ధ రాజకీయాల కోసమే బిసి నినాదం ఎత్తుకుందన్నారు. బీసీల కోసం మాట్లాడుతున్న కవిత జాగృతిని బీసీల చేతిలో పెట్టలేదని ప్రశ్నించారు.కేసీఆర్ జీవిత లక్ష్యం తెలంగాణ సాధన కాదని... తెలంగాణకి ముఖ్యమంత్రి కావడమే అని అన్నారు. తనని ముఖ్యమంత్రిని చేస్తే పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని సోనియాకి చెప్పాడని గుర్తు చేశారు. చెట్ల సంతోష్ ఇప్పుడు చెట్లను ఎందుకు నాటడం లేదని ప్రశ్నించారు. అమెరికా, దుబాయ్ లలో కేటీఆర్, కవితలకి పెట్టుబడులు ఉన్నాయన్నారు. ఇన్వెస్ట్మెంట్ చూసుకోవడానికే కేటీఆర్ విదేశాలకు వెళ్తున్నారని తెలిపారు. సోనియా గాంధీ గారు తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్, కేటీఆర్ మొహంజాహీ మార్కెట్లో గులాబీ పూలు అమ్ముకునే వాళ్ళని అన్నారు. తెలంగాణ రాకపోతే కవిత ఏపీలో బ్యూటీ పార్లర్ పెట్టుకునేదని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు కేసీఆర్ జెండా కూడా ఎగరేయలేదని విమర్శించారు.లిక్కర్ స్కాంలో కేసీఆర్ కూడా భాగస్వామి అని... లిక్కర్ స్కాం చర్చలు జరిగింది ప్రగతి భవన్ లోనే అని మధుయాష్కీ గౌడ్ ఆరోపించారు.

# దేవరకద్రలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

- 1969 లో జరిగిన తొలి దశ తెలంగాణ ఉద్యమంలో 370 మంది అమరులయ్యారు-ఎమ్మార్వో కృష్ణయ్య
- నీళ్ల,నిధులు,నియామకాల కోసం జరిగిన తెలంగాణ రాష్ట్ర పోరాటంలో 1200 మంది ఆత్మబలి దానం చేసుకున్నారు-ఎంపీడీఓ శ్రీనివాసరావు
- దేవరకద్ర పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులకు,పరిశుద్ధ కార్మికులకు బట్టల పంపిణీ చేసిన ఈఓ సీతనాయక్




జూన్ 2,(నగరనిజం ప్రతినిధి): మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని తాసిల్దార్ మరియు ఎంపీడీవో కార్యాలయలలో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కృష్ణయ్య,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు,మున్సిపాలిటీ ఆఫీసులో ఈఓ సీతా నాయక్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ 1969 సంవత్సరంలో జరిగిన తెలంగాణ ఉద్యమంలో 370 మంది అమరులయ్యారు.అదేవిధంగా మలిదశ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు ఉద్యోగులు,మేధావులు,ప్రజలు మరియు రాజకీయ నాయకులు ఐక్య పోరాటం చేశారని అన్నారు. నీళ్లు,నిధులు,నియామకాల కోసం జరిగిన తెలంగాణ రాష్ట్ర పోరాటంలో ఆత్మబలి దానం చేసుకున్న 1200 మంది అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.అనంతరం దేవరకద్ర పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఈఓ సీత నాయక్ ఉద్యోగులకు,పారిశుద్ధ కార్మికులకు బట్టల పంపిణీ చేశారు.

# మినిగోనిపల్లిలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొని,భోజనం చేసిన ఎమ్మెల్యే జియంఆర్


- దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరు అయిన 3500 ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసీడింగులు పంపిణీ చేస్తాం
- ఇచ్చిన మాట ప్రకారం 15 నెలల లోనే ప్రజా ప్రభుత్వం హామీలు నెరవేరుస్తుంటే బిఆర్ఎస్ ఓర్వలేక విమర్శలు చేస్తుంది-ఎమ్మెల్యే జియంఆర్





జూన్ 2,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం మీనిగొనిపల్లి గ్రామంలో పూర్తయిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు విజయమ్మ ఇంట్లో అధికారులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే.అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పేదోడి ఇంటిని సహకారం చేయాలని సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు.ఒక్క మినిగోనిపల్లి గ్రామంలో 82 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరు అయినా 3500 ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసీడింగ్ కాపీలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన 15 నెలల లోనే ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ లేనిపోనీ ఆరోపణలు చేస్తుందన్నారు.

# ఘనంగా వెంకటాపూర్‌లో పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపన



మొయినాబాద్,జూన్ 02 (నగర నిజం):భక్తిశ్రద్ధలతో మూడు రోజులుగా వెంకటాపూర్ గ్రామంలో శ్రీ శ్రీ పోచమ్మ దేవి ఆలయం లో విగ్రహ ప్రతిష్టాపన లు అంగరంగ వైభవంగా నిర్వహించారు వేద పండితులు పూజారు లు కలిసి వేదమంత్రచరణాలతో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు ఈ ఆలయం లో దే వరంపల్లి మహేందర్ రెడ్డి సరిత రెడ్డి దంపతులు.. శ్రీనివాస్ రెడ్డి మంజుల దంపతులు కలిసి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు గత నెల 31న శనివారము నూతన ఆలయ పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమం మొదటి రోజు ఆలయంలో వాస్తు పూజ రెండవ రోజు విగ్రహ పూజలు మూడో రోజు విగ్రహాల ఊరేగింపు తో పాటు ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వేదపండితులు నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జ్ బీమ్ భరత్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు వారు మాట్లాడుతూ గ్రామాలలో దేవాలయాలు నిర్మించుకుంటే భక్తితో పాటు మనశ్శాంతి భక్తులకు లభిస్తుందని అన్నారు దేవాలయాలతోనే మనశ్శాంతి ప్రశాంతత నెలకొంటుందని తెలిపారు. వెంకటాపూర్ గ్రామంలో మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు శ్రీ శ్రీ పోచమ్మ దేవి ఆలయ పునరుద్యోత్త రణ నూతన దేవాలయం మూర్తి దయ ప్రతిష్టాపన ఉత్సవం ఘనంగా నిర్వహించడం వారిని అభినందిస్తూ సన్మానించారు భక్తులు దేవాలయాలను సందర్శించి మనశ్శాంతి ప్రశాంతత పొందాలని అన్నారు ఈ పూజా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మనోజ్ కుమార్ మత్స్యకార సొసైటీ చైర్మన్ బాలరాజ్. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త మాణిక్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మా అన్నయ్య ఉపాధ్యక్షులు మర్రి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ ఆయా పార్టీల నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

# మొయినాబాద్‌లో మనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలు




మొయినాబాద్,జూన్ 02 (నగర నిజం): ఎన్నో పోరాటాలు, మరెన్నో ప్రాణాల త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దారెడ్డి వెంకట్రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మొయినాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ జెండా కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు దారెడ్డి వెంకట్రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొని బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ బతుకు కోసం భాష కోసం అలుపెరుగక సాగిన సమరంతో అవతరించిన రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎన్నో ప్రాణాల త్యాగాలు, ఉద్యమాలతోనే సాధ్యమైందన్నారు. తెలంగాణ ఆర్థిక సంవద అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్న జిల్లాలకు ఇచ్చేదని తెలంగాణను సూన్యం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత కేసిఆర్ హయాంలో మన రాష్ట్రం మన జిల్లా మన ప్రాంతం మన గ్రామం నినాదంతో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్రెడ్డి, మాజీ సర్పంచ్లు శ్రీహరియాదవ్, సుధాకర్యాదవ్, అంజిరెడ్డి, నాయకులు జీవంతు, మోర శ్రీనివాస్, సురేందర్ గౌడ్, వరమేష్, నారంరెడ్డి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల నిఘా నీడలో రాయవరం గ్రామం





గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్,2,(నగర నిజం): నేను సైతం,కమ్యూనిటీ అనే కార్యక్రమం ద్వారా గజ్వేల్ నియోజకవర్గం రాయవరం గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధుల, సహకారంతో గజ్వేల్ నియోజకవర్గంలోని జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయవరం గ్రామంలో (10) సీసీ కెమెరాలు గ్రామ ప్రధాన కూడళ్లలో మరియు ఎంట్రీ మరియు ఎగ్జిట్ ప్రదేశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్, గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మహేందర్ రెడ్డి, మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామ పెద్దలను గ్రామ ప్రజలను అభినందించి.సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న గ్రామాలలో ఎలాంటి నేరాలు నమోదు కావడం లేదని, గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని తెలిపినారు. గ్రామంలో రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపినారు. మరియు పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని గ్రామస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి పోలీస్ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలసి గ్రామంలో పోలీస్ శాఖ తరపున ఏమైనా రక్షణ అవసరాలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా వెంటనే తెలపాలని సూచించారు. గ్రామంలో ఎలాంటి చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు బెల్ట్ షాపులు, గుట్కాలు, ఎవరైనా అమ్మితే మరియు గ్రామంలో పేకాట ఆడితే వెంటనే 8712667100, లేద డైల్ 100 ఫోన్ చేసి సమాచారం అందిస్తే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కుక్కల పావనికనకరాజు, గణపురం గణేష్, ఎక్కాలదేవి వెంకటమ్మ చెంద్రం, కోట శ్రీనివాస్ మరియు గ్రామ పెద్దలు బక్కొల్లా చరణ్, కుక్కల చంద్రయ్య, చిర్ల కనకయ్య రంగ శెంకర్ కుక్కల మల్లేశం, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇస్కఫ్ ఆధ్వర్యంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు




దిల్సుక్నగర్ జూన్ 2 (నగర నిజం)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సరూర్నగర్ డివిజన్ లో ఇస్క ఫ్ ఆధ్వర్యంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శులు నారాయణ, అజీజ్ పాష పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా టిఆర్ఎస్ పార్టీని ఉద్యమ పార్టీగా చేసుకుని రాష్ట్రం సాధించారని కేసీఆర్ చెప్పడం చాలా ఆశాస్పదంగా ఉందని అన్నారు. తెలంగాణ ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరిస్తేనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని కేసీఆర్ మరిచిపోయారని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన వెంటనే టిఆర్ఎస్ పార్టీని రాజకీయ పార్టీగా చేసుకొని సాధారణ ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 10 సంవత్సరాల పాలనలో తెలంగాణను అప్పుల కుప్పగా మార్చినందుకు తెలంగాణ ప్రజలు ఫామ్ హౌస్ కు పరిమితం చేశారని ఆయన తెలిపారు. ప్రస్తుతం కేసీఆర్ కుటుంబ సమస్యలతో ఉన్నారని ఆయన కూతురు కవిత రాసిన లేఖ నే దర్శనమని ఆయన తెలిపారు. సనాతన ధర్మం గురించి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందని ఆయన తెలిపారు సనాతన ధర్మం అంటే పెళ్లయిన భార్య భర్త తోపాటు ఉండాలని భర్త ఎన్ని చిత్రహింసలు పెట్టిన భరించేవారని ఆ కాలంలో విడాకుల ప్రస్తావనే ఉండేది కాదని భర్త చనిపోతే చితి మీద భార్యను కూర్చోబెట్టి భార్యను కూడా తగలబెట్టే వాళ్ళని అది సరైన సనాతన ధర్మం అని ఆయన తెలిపారు. మారుతున్న కాలాన్ని బట్టి సనాతన ధర్మం మారిపోయిందని ముగ్గురు భార్యలను చేసుకున్న పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం గురించి మాట్లాడే నైతి హక్కు లేదని మొదటగా సనాతన ధర్మం గురించి చెప్పేవాడిని జైల్లో వేయాలని పవన్ కళ్యాణ్ ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్ గోపాల్, జోజి, బిక్షపతి గౌడ్, ఎం పద్మ, ప్రభాకర్ రావు, విజయలక్ష్మి, మహబూబ్, కే శ్రీనివాస్, సైదాబీ, రజిత, కె విజయలక్ష్మి, ఎస్.కె హుస్సేన్, జ్యోతి, శ్వేత, చందు, ఎం జ్యోతి, మురళి, సిపిఐ నాయకులు, మహిళా నాయకురాలు, మహిళలు పాల్గొన్నారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# బిఆర్ఎస్ నేతపై దాడి ఘటన కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు..?

## పత్రిక కథనాన్ని ఖండించిన ఏనుగు రాంరెడ్డి



ములుగు:– సిద్దిపేట జిల్లా ములుగు మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామంలో ఏనుగు గోపాల్ రెడ్డి, కి ఏనుగు నరసింహారెడ్డి, ఏనుగు జగ్గం రెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, మధ్యలో జరిగిన భూమి వాదం విషయంలో నగర నిజం పత్రికలో ఈనెల 1,వ తేదీన పార్టీల పేర్లను ప్రచురించిన విషయంలో ఎలాంటి వాస్తవం లేదని ఏనుగు నరసింహారెడ్డి కుమారుడు ఏనుగు రాంరెడ్డి. తప్పుపట్టారు ఇట్టి భూవివాదం విషయంలో పార్టీలకు రంగు పుస్తూ కథనాలు ప్రచురించారని ఇటి విషయంలో ఎలాంటి పార్టీలకు సంబంధం లేదని కేవలం ఇది రెండు కుటుంబల మధ్య జరిగిన వ్యవహారం అని తెలిపారు.

# గజ్వేల్‌లో శ్రీ పెద్దమ్మ తల్లి గుడి భూమి పూజ కార్యక్రమం

- ఎన్నో ఏండ్ల శ్రీ పెద్దమ్మ గుడికల నెరవేరిన వేళ







గజ్వేల్ ప్రజ్ఞాపూర్,జూన్,2,(నగరనిజం): ఎన్నో ఏండ్లుగా ఎదిరిచూస్తున్న గజ్వేల్ లో ముదిరాజ్ ల కుల దైవం శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం భూమి పూజ ఉదయం ఎర్రకుంట సమీపంలో వేదంపండితులు ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారుగజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టి ఇంచార్జి తూముకుంట నర్సారెడ్డి గారు కాంగ్రెసు ప్రతినిధులతో వచ్చి కొబ్బరికాయ కొట్టి ప్రభుత్వం నుంచి గుడికి కావలసిన నిదులు సమకూర్చుతమని హమి ఇచ్చారు అలాగే బిర్ యస్ నుంచి యమ్ యల్ సి యాదవరెడ్డి , మల్కాజ్ గిరి మాజీ యమ్ యల్ ఎ మైనంపల్లి హన్మంతరావు , బిఆర్ యస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ అదికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావ్ మరియు బిజెపి, బిర్ యస్ ,కాంగ్రెస్ పార్టీల నాయకులు ,మార్కెట్ కమిటీ చైర్మన్ నరెందర్ రెడ్డి ,సర్దార్ ఖాన్ ,ఆత్మకమిటి చైర్మన్ మల్లారెడ్డి,నాయిని యాదగిరి , గాడిపల్లి బాస్కర్,సుఖేందర్ రెడ్డి ,మొనగారి రాజు , స్థానిక అన్ని కులసంఘాల నాయకులు మరియు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్, గుంటుకు రాజు,పిట్ల ఆంజనేయులు, చింతకుమార్ ,గుంటుకు మల్లేశం, కాశమైన బిక్షపతి,మామిండ్ల నాగు,గుంటుకు బిక్షపతి,గుంటుకు రవి,గుంటుకు మహేష్ ,గుంటుకు యాదగిరి, తలారి వెంకటి ,చిక్కుడు ప్రసాద్ ,గుంటుకు రామసామి,కాళ్ళసాయి,పిట్లనరేష్ ,బాకి శ్రీనివాస్, అడప రాజు,జంగంసుధాకర్, గుళ్ళరాజు, కాళ్ళయాదగిరి, చిక్కుడు రాములు ,సాయి,పిట్ల నాగరాజు ,బాకీ సామి,పిట్ల బిక్షపతి, చింత వెంకటేష్, గడీల సంజయ్ ,అంతని మల్లేశం,కాశమైన ఈశ్వర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన





గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్,2,(నగరనిజం): ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు జరిగితే వాటిని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆసుపత్రి సిబ్బందికి గజ్వేల్ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలపై సిబ్బందికి పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రులలో అనుకోకుండా అగ్ని ప్రమాదం జరిగితే ఆసుపత్రిలో ఉన్న ఫైర్ సేఫ్టీ ద్వారా పలు విధాలుగా ప్రమాదకటనను కొద్ది మేరకు తగ్గించుకునే అవకాశాలు ఉంటాయని, అంతేకాకుండా మహిళలు ఇంట్లో వాడే గ్యాస్ లీకేజీ పై కూడా అవగాహన కల్పించారు రద్దీ ప్రాంతాలలో ఎప్పుడైనా ప్రమాదాలు జరిగితే అగ్నిమాపక శాఖ అధికారులు క్షతగాత్రులను చేసే చికిత్సలపై అవగాహన కల్పించారు పెట్రోల్ డీజిల్ ద్వారా ప్రమాదాలు జరిగితే వాటిపైన నీటితో చల్లార్చకుండా ఇసుకను వాడి చల్లార్చాలని అగ్నిమాపక శాఖ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ స్వరూప, సువర్ణ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్ ,2,(నగర నిజం): వివిధ ప్రభుత్వ కార్యాలయం వద్ద జాతీయ జెండా కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరు మల్లారెడ్డి . ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి ,ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, డాకిరెడ్డి బుచ్చిరెడ్డి, కొత్తపేట రాజమణి రామ్ రెడ్డి ,శాంతం స్వామి ,రాజలింగం గౌడ్, ఆర్ అండ్ డి కాలనీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయిని శ్రీనివాస్, స్వామి, జాలిగామ గ్రామ అధ్యక్షులు నాయకం శ్రీనివాస్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం



కొండపాక మండలం, జూన్, 2,(నగరనిజం): మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరించిన ఏఎంసీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి . ఈ కార్యక్రమంలో బట్ట పరశురాం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుపు భూంరెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు వాసవి లింగారావు , ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి తండ్రిని కోల్పోయిన పిల్లలు

## - అనాధలుగా మారిన ఇద్దరు పిల్లలు-



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్ , 2,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని మల్లన్న సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. సంవత్సరం క్రితం వారి భార్య కూడా అనారోగ్యంతో మృతి చెందడంతో ఇద్దరు కొడుకులు అనాధలైనారు. ఒకరు 9 సంవత్సరాలు, రెండవ కొడుకు 6 సంవత్సరాలు వీరిది నిరుపేద కుటుంబం కాగా రెక్క ఆడితే గాని పూట గడవని పరిస్థితి వారిది. భార్యను మర్చిపోలేని భర్త సంవత్సరం నుండి భార్య జ్ఞాపకలతోనే గడుపుతూ వారి పిల్లలు పోషించుకుంటూ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ ఇద్దరు పిల్లలు అనాధలుగా మారారు. తండ్రిని ఎలాగైనా బతికించుకోవాలని చూసిన పిల్లలు పేదరికం వెంటాడడంతో తండ్రికి మెరుగైన వైద్యం చేపించలేకపోయామని తండ్రి మీద పడి కన్నీరు మున్నీరు అయ్యారు. తల్లి తండ్రి లేని పిల్లల దుఃఖాన్ని చూస్తూ ఈ కష్టం పరాయి వారికి కూడా రాకూడదని గ్రామంలోని ప్రజలు పిల్లల బాధను చూసి శోకసముద్రంలో మునిగిపోయారు. తండ్రి మృతి చెందిన పిల్లలకు సహాయం చేయడానికి గ్రామంలోని ప్రజలు, గ్రామ పెద్దమనుషులు, నాయకులు, యూత్ సంఘాలు ఎవరికి ఎంత తోచితే అంత డబ్బులను కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ డబ్బులతో వారి తండ్రి అంతక్రియలకు ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే ఎవరైనా ఈ పిల్లలకు ఆర్థిక సహాయం చేసి పిల్లల్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు తెలిపారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- పారిశుద్ధ కార్మికులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి





గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్, 2,(నగర నిజం): కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 6, 7 వ వార్డుల లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే కార్మికులకు లబ్ధి జరుగుతుందన్నారు గత ప్రభుత్వం మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు వారికి సమయానికి వేతనాలు ఇవ్వక తీవ్ర ఇబ్బందుల గురిచేసారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుండి కార్మికులకు ఇతర రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందికి వేతనాలు సమయానికి చెల్లిస్తుంది అన్నారు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ పాత్ర అమోఘమైంధి అన్నారు పారిశుద్ధ కార్మికులకు సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తంజముల్ మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ మతిన్ ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ వాహిద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క రేగొండ గౌడ్ వు డెం శ్రీనివాస్ రెడ్డి చిట్కుల శివారెడ్డి మన్నే అరుణ్ కుమార్ జోగిని లక్ష్మణ్ పూజారి శ్రావణ్ కుమార్ కృష్ణ మహేష్ చారి బాబు ముత్యాలు వంక నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్యక్రమం

- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్
- తెలంగాణ రాష్ట్రమిచ్చిన సోనియా గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు
- తెలంగాణ తల్లి, తెలంగాణ జాతీయ గీతాన్ని అధికారికంగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
- ప్రజా సంక్షేమాన్ని చూసి ఓర్వలేకపోతున్న మాజీ మంత్రివర్యులు హరీష్ రావు
- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్
- జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్



అక్బర్ పేట భూంపల్లి మండలం, జూన్, 2,(నగర నిజం): కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 11వ తెలంగాణా రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ జెండాను ఆవిష్కరించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాట్లాడుతూ మూడున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన శ్రీమతి సోనియా గాంధీకి, ఆనాటి కాంగ్రెస్ పార్టీ యూపీఏ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహానికి అలాగే తెలంగాణ జాతీయ గీతానికి జీవోలు ఇచ్చినటువంటి ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ తల్లి విగ్రహాన్ని మరియు తెలంగాణ జాతీయ గీతాన్ని అధికారికంగా ప్రకటించకపోగా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారు సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కు గ్యాస్ సబ్సిడీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సన్న బియ్యం, రైతు రుణమాఫీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉంటే నేడు ప్రజా ప్రభుత్వం మూడు లక్షల రేషన్ కార్డులు ఇచ్చిందని తెలిపారు. నిరుద్యోగులకు 59,000 ఉద్యోగాలతో పాటు రాజీవ్ యువ వికాస్ ద్వారా ఐదు లక్షల మంది కి 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు రుణాలను ప్రజా ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇంతటి మంచి కార్యక్రమాలు చేస్తుంటే ఓర్వలేక హరీష్ రావు విమర్శలు చేస్తున్నారని, అధికారం కోల్పోయి పిచ్చిగా మాట్లాడుతున్నారని ఇకనైనా వాటిని మానుకోవాలని హరీష్ రావుకి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, యూత్ మండల అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్, కూడా వెల్లి దేవస్థానం కమిటీ డైరెక్టర్లు పుద్దోజి ప్రభాకర్ చారి, కడవెరుగు నాగరాజు, మాజీ సర్పంచ్ కాకి రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, బొమ్మెర శ్రీధర్, ఎల్లనగారి సురేందర్ రెడ్డి, కూతురి చందు, ఉత్తమ్ నరేష్, షేర్ పల్లి స్వామి, పల్లె సుధాకర్, జీడిపల్లి రమేష్, పర్స నర్సింలు, కటికే రాజు, దుబ్బరాజు, బోయిని పరుశరాములు, శంకర్, తుడుం స్వామి, తుడుం కాంతారావు, ఎల్లయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మామిడాల గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు శంకుస్థాపన కార్యక్రమం



ములుగు మండలం, జూన్, 2,(నగరనిజం): మామిడాల గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వంటిమామిడి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాంగిర్, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజి రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు ఏ జెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబేర్ పాషా, మాజీ జెడ్పిటిసి అర్జున్ గౌడ్,గజ్వేల్ నియోజకవర్గ జాగృతి సోషల్ మీడియా ఇన్చార్జ్ కొమ్ము నవీన్ కుమార్,మామిడాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.